
సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం
RNI APTEL / 2018/76380
SK1 one NEWS HD
# సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 07 సంచిక : 373 | పేజిలు : 08, వెల రూ. 2 రూ/ | ఆదివారం 29-03-2026

- ★మళ్లీ ఆ తప్పు జరగకూడదు
- ★ఏపీ రాజధాని అమరావతి చట్టబద్ధతపై తీర్మానం చేసేందుకు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ప్రారంభమయింది.
- ★దీనిపై సభలో సుమారు 4 గంటలపాటు సుదీర్ఘ చర్చ జరగనుంది.
- ★అమరావతికి చట్టబద్ధత తీర్మానం చేసి.. ఆ తీర్మానాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపనుంది.
- ★తెలుగు రాష్ట్రాల విభజన తర్వాత హైదరాబాద్ ను పదేళ్లపాటు ఉమ్మడి రాజధానిగా చేసిన విషయం తెలిసిందే.
- ★ఉమ్మడి రాజధాని గడువు 2024 జూన్ 2 తోనే ముగిసింది. కానీ.. ఇంతవరకూ రాష్ట్ర రాజధానికి చట్టబద్ధత రాలేదు.
- ★దీంతో రాష్ట్ర రాజధానికి చట్టబద్ధత తీసుకొచ్చే దిశగా ఏపీ సర్కార్ అడుగులు వేస్తోంది.
- ★రాష్ట్ర ప్రగతికి ఎదురయ్యే సవాళ్లను శాశ్వతంగా తొలగించే యజ్ఞమని, ఈ పవిత్ర యజ్ఞంలో భాగస్వామ్యమయ్యే భాగ్యం మనందరికీ లభించిందన్నారు.
- ★2014లోనే రాష్ట్రాన్ని తీరం చేర్చే బాధ్యతను ప్రజలు చంద్రబాబుకు అప్పగించారని, ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం అమరావతిని పక్కనపెట్టి మూడు రాజధానులంటూ అయోమయానికి గురిచేసిందని గుర్తుచేశారు

### రాజధాని అమరావతిలో నిర్మాణాలను 2028 కల్లా
# పూర్తి చేస్తాం
## రాజధాని చట్టబద్ధత తీర్మానం ప్రవేశపెట్టిన సీఎం చంద్రబాబు
## పొట్టి శ్రీరాముల ప్రాణత్యాగం వల్లే..




ఏపీ రాజధాని అమరావతి చట్టబద్ధతపై తీర్మానం చేసేందుకు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ప్రారంభమయింది. దీనిపై సభలో సుమారు 4 గంటలపాటు సుదీర్ఘ చర్చ జరగనుంది. అమరావతికి చట్టబద్ధత తీర్మానం చేసి.. ఆ తీర్మానాన్ని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపనుంది. తెలుగు రాష్ట్రాల విభజన తర్వాత హైదరాబాద్ ను పదేళ్లపాటు ఉమ్మడి రాజ ధానిగా చేసిన విషయం తెలిసిందే. ఉమ్మడి రాజధాని గడువు 2024 జూన్ 2 తోనే ముగిసింది. కానీ.. ఇంత వరకూ రాష్ట్ర రాజధానికి చట్టబద్ధత రాలేదు. దీంతో రాష్ట్ర రాజధానికి చట్టబద్ధత తీసుకొచ్చే దిశగా ఏపీ సర్కార్ మిగతా 2లో

## ఐదేళ్ల పాలనలో అవినీతి, కబ్జాలు దౌర్జన్యాలు చోటు చేసుకున్నాయి.



- ❄అమరావతికి చట్టబద్ధత కల్పించుకునేలా అసెంబ్లీలో తీర్మానం చేసుకోవటం సంతోషకరం గత పాలకుల విధ్వంసం కారణంగా మళ్లీ 12 ఏళ్ల తర్వాత చట్టబద్ధత కోసం మాట్లాడుకోవటం దురదృష్టం కూడారాష్ట్ర విభజన చేసిన తర్వాత పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా, అమరావతికి నిధులు ఇచ్చారు.
- ❄బద్ధత కోసం మాట్లాడుకోవటం దురదృష్టం కూడారాష్ట్ర విభజన చేసిన తర్వాత పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా, అమరావతికి నిధులు ఇచ్చారు. అలాగే వెనుకబడిన ప్రాంతాలకు కూడా ప్రత్యేక ప్యాకేజీ నిధులు, రైల్వే జోన్ లాంటి హామీలు ఇచ్చారు.

అమరావతికి చట్టబద్ధత కల్పించుకునేలా అసెంబ్లీలో తీర్మానం చేసుకోవటం సంతోషకరం గత పాలకుల విధ్వంసం కారణంగా మళ్లీ 12 ఏళ్ల తర్వాత చట్టబద్ధత కోసం మాట్లాడుకోవటం దురదృష్టం మిగతా 2లో

## రాష్ట్ర విభజనపై కాంగ్రెస్ బాధ్యతారాహిత్యం




- ⌘ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ మాత్రం బాధ్యతగా వ్యవహరించలేదని ఏపీ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విమర్శలు చేశారు.అలాగే ఆనాటి అనాలోచిత నిర్ణయాల వల్లే నేటికీ రాజధాని కోసం కొట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.
- ⌘భౌగోళికంగా రాష్ట్రాలు విడిపోయినా తమ దృష్టిలో తెలుగు నేల ఎప్పుడూ ఒక్కటేనని, ఆంధ్ర – తెలంగాణ అనే భేదభావం తమకు లేదని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ మాత్రం బాధ్యతగా వ్యవహరించలేదని ఏపీ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం లో మిగతా 2లో

### ప్రజాభిప్రాయాన్ని దృష్టిలో పెట్టుకోకుండా
# నియంతృత్వంగా వ్యవహరించారు
## ముళ్ల కంచె వేసి పవన్ కల్యాణ్‌ను అడ్డుకున్నారు

- ●చంటి బిడ్డలతో మహిళల పోరాటం మరువలేనిది: నాదెండ్ల మనోహర్
- ●రాష్ట్రానికి శాశ్వత రాజధానిగా అమరావతి, దానికి చట్టబద్ధత కల్పించే అంశంపై చేస్తున్న తీర్మానం చేసుకుని కేంద్రానికి పంపుతున్నాం
- ●విభజన చట్టంలో ఉన్న ఓ సాంకేతిక అడ్డంకి ఈ తీర్మానం ద్వారా తొలగిపోతుందని భావిస్తున్నాం




రాష్ట్రానికి శాశ్వత రాజధానిగా అమరావతి, దానికి చట్టబద్ధత కల్పించే అంశంపై చేస్తున్న తీర్మానం చేసుకుని కేంద్రానికి పంపుతున్నాం.విభజన చట్టంలో ఉన్న ఓ సాంకేతిక అడ్డంకి ఈ తీర్మానం ద్వారా తొలగిపోతుందని భావిస్తున్నాంరాజధాని కోసం చేసుకుంటున్న ఈ తీర్మానం మిగతా 2లో

## అమరావతికి చట్టబద్ధతతో భావితరాలకు భరోసా



తీర్మానంతో భావితరాలకు భరోసా

జగన్ మూడు ముక్కలాటతో సర్వనాశనం

ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయించడం అభినందించ దగ్గ విషయమని, ఈ తీర్మానం భావితరాలకు భరోసానిస్తుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు.

అమరావతి : ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం మిగతా 2లో


### పామర్రు పోలీస్ స్టేషన్ సీసీ టీవీ ఫుటేజ్‌లు
# రిలీజ్ చేసి పోలీసులే నిరూపించుకోవాలి
## సుప్రియ దాడి చేసినట్టు ఆధారాలు చూపించండి

- ●నోట్ రిలీజ్ చేస్తే పోలీసుల తప్పులు ఒప్పులై పోవు
- ●నాది తప్పయితే క్షమాపణలు చెబుతా
- ●పోలీస్ స్టేషన్ సీసీ టీవీ ఫుటేజ్‌లు మీడియాకు ఇవ్వాలి
- ●సుప్రియ సోదరుడు దొంగతనం చేసుంటే ఆధారాలేవి?
- ●వీడియో ఉంటే ఎందుకు బయట పెట్టడం లేదు?
- ●అక్రమ కేసులతో బలహీనులను భయపెట్టడం తప్పు
- ●సుప్రియ కుటుంబానికి వైయస్సార్సీపీ అండగా ఉంటుంది




పోలీసుల మీద తాను అసత్య ఆరోపణలు చేసినట్టు వారు నోట్ రిలీజ్ చేసి ఊరుకుంటే సరిపోదని, నర్సింగ్ విద్యార్థిని జుజ్జు వరపు సుప్రియ విషయంలో ఎలాంటి తప్పు చేయలేదని పామర్రు పోలీస్ స్టేషన్ సీసీ టీవీ ఫుటేజ్‌లు రిలీజ్ చేసి పోలీసులే నిరూపించుకోవాలని వైయస్సార్‌సీపీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) డిమాండ్ చేశారు. మిగతా 2లో

## ఇరాన్ నాయకత్వాన్ని తుడిచిపెట్టేశాం.. సుప్రీం లీడర్ కూడా లేరు



- ○ఇరాన్‌తో కొనసాగుతున్న యుద్ధం నేపథ్యంలో ఆ దేశ నాయకత్వంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

ఇరాన్‌తో కొనసాగుతున్న యుద్ధం నేపథ్యంలో ఆ దేశ నాయకత్వంపై మిగతా 2లో

## బెంగాల్‌లో ఉత్పత్తయ్యే ఎల్పీజీ రాష్ట్రం దాటిపోకూడదు



- ○పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం (ఈసీ) తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం (ఈసీ) తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ఎల్పీజీ సంక్షోభం నెలకొన్న తరుణంలో, మిగతా 2లో

## అమెరికాకు నరకం అంటే ఏంటో చూపిస్తాం



- ○అమెరికాతో పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య ఇరాన్ భారీ స్థాయిలో సైనిక సమీకరణ చేపట్టింది.

అమెరికాతో పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య ఇరాన్ భారీ స్థాయిలో సైనిక సమీకరణ చేపట్టింది. దేశవ్యాప్తంగా మిలియన్‌కు పైగా యోధులు యుద్ధానికి సిద్ధంగా ఉన్నారని మిగతా 2లో

## అమరావతి చట్టబద్ధతకు అసెంబ్లీ తీర్మానం హర్షణీయమే



- ❖మోసంపై వద్దా అసెంబ్లీ తీర్మానం?
- ❖అమరావతి చట్టబద్ధతకు అసెంబ్లీ తీర్మానం హర్షణీయమే అని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు.
- ❖ఈ నేపథ్యంలోనే ఆమె శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

అమరావతి చట్టబద్ధతకు అసెంబ్లీ తీర్మానం హర్షణీయమే అని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఆమె శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మిగతా 2లో

- ➢అభివృద్ధి చేశాం కాబట్టే ఆ ప్రాంతం ఐదో స్థానంలో ఉందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు.
- ➢అమరావతి చట్టబద్ధత తీర్మానంపై అసెంబ్లీ లో చర్చ సందర్భంగా 2014-19 సమయంలో జరిగిన అభివృద్ధి ఆయన కీలక విషయాలు గుర్తు చేశారు.
- ➢ఒకప్పుడు అనంతపురం చాలా వెనుకబడి ఉండేదని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత క్రియా పరిశ్రమను తీసుకొచ్చామని తెలిపారు.
- ➢కియా పరిశ్రమ రావడం వల్ల అనంతపురం ఇప్పుడు ఐదో స్థానంలో ఉందని పేర్కొన్నారు. రాయలసీమను హార్టికల్చర్ ద్వారా దెవలప్ మెంట్ చేశామని చెప్పారు.
- ➢ఉత్తరాంధ్ర కు చాలా కంపెనీలను సీఎం చంద్రబాబు తీసుకొచ్చారని గుర్తు చేశారు.
- ➢రాజధానిగా అమరావతి ఉంటుందని 2019-24 ఎన్నికలకు ముందు వైఎస్ జగన్ చెప్పలేదా అని ప్రశ్నించారు.

### అభివృద్ధి చేశాం కాబట్టే ఆ ప్రాంతం
# ఐదో స్థానంలో ఉంది
## అమరాతి రాజధాని బిల్లుపై ఢిల్లీకి అడుగులు
## జగన్‌కు ఆత్మలతో మాట్లాడే అలవాటు..
## ముఖ్యమైన చర్చ జరుగుతుంటే.. జగన్ బెంగళూరుకి వెళ్లిపోయారు



అభివృద్ధి చేశాం కాబట్టే ఆ ప్రాంతం ఐదో స్థానంలో ఉందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. అమరా వతి చట్టబద్ధత తీర్మానంపై అసెంబ్లీ లో చర్చ సందర్భంగా 2014-19 సమయంలో జరిగిన అభివృద్ధి ఆయన కీలక విషయాలు గుర్తు చేశారు.ఒకప్పుడు అనంత పురం చాలా వెనుకబడి ఉండేదని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత క్రియా పరిశ్రమను తీసుకొచ్చామని తెలిపారు. కియా పరిశ్రమ రావడం వల్ల అనంతపురం మిగతా 2లో

## ‘ ఆ ఆడియోలను నేషనల్ ఫోరెన్సిక్‌కు పంపాలి’



- ▶▶దళితుల గురించి దళిత సంఘాల గురించి అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావుపై ఫిర్యాదు చేయడానికి ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్‌కు వైఎస్సార్‌సీపీ నేతలు వెళ్లారు.
- ▶▶అయితే దీనికి సంబంధించి కౌంటర్‌ఫైల్ ఇవ్వడానికి సీఐ బాజీలాల్ నిరాకరించారు.
- ▶▶దాంతో వైఎస్సార్‌సీపీ నేతలు, సీఐ మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. మిగతా 2లో

సీమకిరణం నంద్యాల కర్నూలు తెలుగు దినపత్రిక www.seemakiranam.com, www.seemakiranamnews.com



## ఇరాన్ నాయకత్వాన్ని తుడిచిపెట్టేశాం..సుప్రీం లీడర్ కూడా లేరు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ అయతొల్లా మొజ్తబా ఖమేనీ మరణించి ఉండొచ్చని, ప్రస్తుతం ఆ దేశంలో పనిచేసే నాయకత్వమే లేకుండా పోయిందని ఆయన పేర్కొన్నారు. అమెరికా సైనిక దాడుల ప్రభావంతో ఇరాన్ ఉన్నత స్థాయి కమాండ్ మొత్తం తుడిచిపెట్టుకుపోయిందని, ఇది ఆ దేశ నాయకత్వంపై తీవ్ర అనిశ్చితిని సృష్టించిందని ట్రంప్ అన్నారు.మయామిలో జరిగిన ఫ్యూచర్ ఇన్వెస్ట్‌మెంట్ ఇనిషియేటివ్ ప్రయారిటీ సమ్మిట్‌లో ప్రసంగించిన ట్రంప్, ఇరాన్‌పై యుద్ధం, అమెరికా సైనిక చర్యల ప్రభావం గురించి విశ్లేషించారు. ఈ సందర్భంగా ఇరాన్ నాయకత్వం, సైనిక శక్తిని పూర్తిగా నాశనం చేశామని ఆయన వ్యాఖ్యానించారు. "వారి నాయకులంతా చనిపోయారు... వారి సుప్రీం లీడర్ ఇక సుప్రీం కాదు. ఆయన చనిపోయారు" అని ట్రంప్ తెలిపారు.

## బెంగాల్‌లో ఉత్పత్తయ్యే ఎల్పీజీ రాష్ట్రం దాటిపోకూడదు

ఇక్కడ ఉత్పత్తి అవుతున్న గ్యాస్‌ను బయటకు పంపవద్దని ఆమె డిమాండ్ చేశారు. అదే సమయంలో, ఓటర్ల జాబితా నుంచి పేర్లను తొలగిస్తున్నారంటూ ఎన్నికల సంఘంపై సంచలన ఆరోపణలు చేశారు. పశ్చిమ బర్ధమాన్ జిల్లాలో ఎన్నికల ప్రచారానికి వెళ్లే ముందు, కోల్‌కతా విమానాశ్రయంలో శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ, "ప్రస్తుత సంక్షోభ పరిస్థితుల్లో పశ్చిమ బెంగాల్‌లో ఉత్పత్తి అయిన ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లను రాష్ట్రం దాటి వెళ్లనివ్వకూడదు. ఎన్నికల ముందు ఈసీ పెద్ద ఎత్తున బ్యూరోక్రాట్లు, పోలీసు అధికారులను బదిలీ చేయడం, ఇతర రాష్ట్రాలకు డిప్యుటేషన్‌పై పంపడం వంటి చర్యల వల్ల ఇక్కడి గ్యాస్‌ను బయటకు తరలించే ప్రమాదం ఉంది.

## అమెరికాకు నరకం అంటే ఏంటో చూపిస్తాం

ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ ప్రకటించింది. ఇదే సమయంలో, ఇరాన్ అణు విధానంలో కీలక మార్పులకు సంకేతాలు ఇచ్చింది. అవసరమైతే అణు ప్రతిస్పందన కూడా పరిశీలిస్తామని అమెరికాకు హెచ్చరించింది. ఇరాన్ ప్రభుత్వ అనుబంధ మీడియా సంస్థ తస్నీమ్.. 'ఇరాన్‌లో లక్ష మందికిపైగా అమెరికాతో భూతల యుద్ధానికి సిద్ధమయ్యారు. బసిజ్, ఇస్లామిక్ రివల్యూషన్ గార్డ్స్ కార్ప్స్, ఆర్మీ నిర్వహిస్తున్న కేంద్రాల్లో యువకులు పెద్ద సంఖ్యలో చేరుతున్నారు. అమెరికా సైన్యం ఇరాన్ నేలపై అడుగుపెడితే వారికి నరకం అంటే ఏంటో చూపిస్తామని హెచ్చరిస్తున్నారు.' అని నివేదించింది. అమెరికాతో పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య ఇరాన్ భారీ స్థాయిలో సైనిక సమీకరణ చేపట్టింది. దేశవ్యాప్తంగా మిలియన్‌కు పైగా యోధులు యుద్ధానికి సిద్ధంగా ఉన్నారని ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ ప్రకటించింది. ఇదే సమయంలో, ఇరాన్ అణు విధానంలో కీలక మార్పులకు సంకేతాలు ఇచ్చింది.

## ఐదేళ్ల పాలనలో అవినీతి, కబ్జాలు దౌర్జన్యాలు చోటు చేసుకున్నాయి.

కూడారాష్ట్ర విభజన చేసిన తర్వాత పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా, అమరావతికి నిధులు ఇచ్చారు. అలాగే వెనుకబడిన ప్రాంతాలకు కూడా ప్రత్యేక ప్యాకేజీ నిధులు, రైల్వే జోన్ లాంటి హామీలు ఇచ్చారు.కూటమి అధికారంలోకి వచ్చాక వాటిని సాకారం చేసుకున్నాంఅమరావతికి గ్రోత్ ఇంజన్ గా మారేలా అవుటర్ రింగ్ రోడ్డు, స్మార్ట్ సిటీ, క్యాపిటల్ గెయిన్స్ లాంటి సహకారం కేంద్రం అందించింది2019లో వైరస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది. సీఆర్డీఏ చట్టాన్ని రిపీల్ చేశారు. తడిగుడ్డతో ప్రజల గొంతు కోశారు.ఐదేళ్ల పాలనలో అవినీతి, కబ్జాలు దౌర్జన్యాలు చోటు చేసుకున్నాయి. రాజధాని రైతులపై దాష్టికాలకు పాల్పడ్డారురాజధానిని రియల్ ఎస్టేట్ అన్నారు. సామాజిక వర్గం కోసం అని నాటకాలు ఆడారుమూడు రాజధానుల పేరిట వికృత రాక్షస క్రీడకు తెరతీసి ధ్వంసం చేశారు. ప్రాంతాల మధ్య వైషమ్యం సృష్టించారురాయలసీమలో స్టీల్ ప్లాంట్‌కు మళ్లీ మళ్లీ భూమి పూజ చేసి కనీసం ఇటుక కూడా పేర్చలేదు. ఏ కేంద్ర సంస్థ రాష్ట్రానికి రాలేదు2024లో దానిని కలసి కట్టుగా పారదోలాం. ఇప్పుడు పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. రాజధాని పునర్నిర్మాణం వేగంగా జరుగుతోంది. శాశ్వత రాజధానిగా అమరావతి నిలిచిపోవాలి. అందుకే తీర్మానానికి మద్దతు ఇస్తున్నాంజగన్ ను నల్లమల అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి ఒక్క ఐదు నిముషాలు మాట్లాడిస్తే ఏదో సినిమాలో చూపించినట్టు నిజాలు మాట్లాడితే చెట్లు ఆకులన్నీ రాలి అంతా మోడుబారిపోతుందిరైతుల త్యాగనిరతికి హ్యాట్సాఫ్. రాష్ట్రానికి గ్రోత్ ఇంజన్ గా అమరావతి నిలిచిపోతుంది. బీజేపీ తరపున ఈ తీర్మానానికి సంపూర్ణ మద్దతు పలుకుతున్నాం

## రాష్ట్ర విభజనపై కాంగ్రెస్ బాధ్యతారాహిత్యం

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విమర్శలు చేశారు.అలాగే ఆనాటి అనాలోచిత నిర్ణయాల వల్లే నేటికీ రాజధాని కోసం కొట్టుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భౌగోళికంగా రాష్ట్రాలు విడిపోయినా తమ దృష్టిలో తెలుగు నేల ఎప్పుడూ ఒక్కటేనని, ఆంధ్ర – తెలంగాణ అనే భేదభావం తమకు లేదని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. రాష్ట్రం ఏర్పడిన కొత్తలో సరైన కార్యాలయాలు కూడా లేని క్లిష్ట పరిస్థితులు ఎదురయ్యాయని, అయినప్పటికీ సీఎం చంద్రబాబు నాయుడు ఒక బలమైన ఆశావాదిగా అకుంఠిత దీక్షతో పనిచేశారని కొనియాడారు.అలాగే రాష్ట్రం ఏర్పడి ఇన్నేళ్లవుతున్నా ఇప్పటికీ రాజధాని విషయంపై సందిగ్ధత, ఘర్షణలు కొనసాగడం దురదృష్టకరమని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. విభజన సమయంలో సరైన ప్రణాళిక లేకపోవడం వల్ల పాలన పరంగా ఎన్నో ఇబ్బందులు ఎదురయ్యాయని, కనీస సౌకర్యాలు లేకపోయినా పట్టుదలతో అభివృద్ధి వైపు అడుగులు వేశామని గుర్తు చేశారు. తెలుగు ప్రజలందరూ భాషా పరంగా ఒక్కటేనని భావిస్తూనే, విభజన గాయాల నుంచి కోలుకుని రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పునరుద్ఘాటించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక్కటే రాజధాని ఉందని, అది అమరావతి మాత్రమేనని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. చంద్రబాబులాంటి వ్యక్తి చేతిలో ఏపీ ఉంటేనే అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాజధాని కోసం రైతులు 33 వేల ఎకరాలు ఇచ్చారని తెలిపారు. వైసీపీ పాలనలో అమరావతిపై కక్ష కట్టారని, మూడు రాజధానులంటూ మూడుముక్కలాట ఆడారని మండిపడ్డారు. వైసీపీ పాలనలో ప్రజలకు రక్షణ లేకుండాపోయిందన్నారు. రాజధాని కోసం భూములిచ్చిన రైతులను హింసించారని ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం పవన్ అసెంబ్లీలో మాట్లాడుతూ.. 'రాజకీయ స్థిరత్వం చాలా ముఖ్యం. తెలంగాణ వేరు.. ఏపీ వేరు అనే భావన మాకెప్పుడూ లేదు. తెలుగునేల అనేదొక్కటే మా భావన. రాష్ట్ర విభజనలో కాంగ్రెస్ బాధ్యతగా వ్యవహరించలేదు. రాజధాని లేని రాష్ట్రంగా మనం ఇంకా కొట్టుకుంటూనే ఉన్నాం. ఏపీ నేలపై ప్రేమతోనే ఎలాంటి షరతులు లేకుండా టీడీపీతో కలిశాం. రాష్ట్రాన్ని కాపాడుకోవాలనే కూటమిగా ఏర్పడ్డాం. వైసీపీ హయాంలో ఎక్కడ చూసినా అరాచకమే. ఇళ్ల నుంచి బయటకు రావాలంటే మహిళలు భయపడేవారు. ప్రశ్నించిన అందరిపైనా దాడులు చేశారు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అమరావతి చట్టబద్ధతకు అసెంబ్లీ తీర్మానం హర్షణీయమే

సెక్షన్ 5 సవరణకు కేంద్రాన్ని కోరడం న్యాయబద్ధమేనని, మళ్లీ ఏ జగన్ లాంటోళ్లు వస్తే.. అని ముందుచూపు ఉండడం మీ విజన్ కి నిదర్శనం అనుకుందాం.. మరి రాజధాని కోసం విభజన చట్టంలో పెట్టిన సెక్షన్ 94(3) సంగతేంటి చంద్రబాబు గారూ ? అని ప్రశ్నించారు. సెక్షన్ 5 ( సబ్ సెక్షన్ 2) లో ఎట్ అమరావతి పదాన్ని పెట్టించేందుకు ఉన్న శ్రద్ధ.. సెక్షన్ 94(3) కింద అమరావతి ఫండ్స్ అడిగేందుకు లేదా? గెజిట్ తోనే అమరావతి గెయిన్ అవుతుందా? ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని నిర్మాణ బాధ్యత కేంద్రానిదే అని తెలియదా ? ఎంతైతే అంత కేంద్రం నిధులు ఇవ్వాల్సిందే అనే క్లాజ్ సెక్షన్ 94(3ఎ) చదవలేదా? అని ప్రశ్నల వర్షం కురిపించారు.'కేంద్రం చేస్తున్న మోసంపై వద్దా అసెంబ్లీ తీర్మానం ? నిధులు హక్కుగా ఇవ్వాల్సిందేనని చేయొద్దా తీర్మానం ? విభజన చట్టానికి కేంద్రం తూట్లు పొడుస్తుంటే అసెంబ్లీ వేదికగా తీర్మానం వద్దా? మోడీ గారిచ్చిన చెంబుడు నీళ్లు,తట్టెడు మట్టితో సరిపెట్టుకుందామా ? ఇదే బీజేపీ రాజధానికి ఇచ్చిన గొప్ప ప్రసాదంగా భావిద్దామా ? అసలొద్దు.. అప్పులిప్పిస్తే చాలని రాజీపడదామా? పదో పరకో ముష్టిగా పడేస్తుంటే ఇప్పటికింతే సంతోషం అనుకుందామా? అమరావతికి నిర్మాణానికి పట్టే రూ.1 లక్ష కోట్లు ప్రజల నెత్తిమీద వేద్దామా? ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన సంధిస్తున్న ప్రశ్నలపై కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అసెంబ్లీ వేదికగా సమాధానం చెప్పాలి' అని షర్మిల డిమాండ్ చేశారు.అమరావతిని చట్టబద్ధ రాజధానిగా గుర్తించాలని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేయడాన్ని రాష్ట్ర వైసీపీ చీఫ్ షర్మిల స్వాగతించారు. ఇదే సమయంలో కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై ఆమె ప్రశ్నలు కురిపించారు. "కేవలం గెజిట్ నోటిఫికేషన్‌లో పేరు ఉంటే సరిపోతుందా? రాజధాని నిర్మాణానికి కావాల్సిన లక్ష కోట్ల నిధులు ఎక్కడి నుంచి వస్తాయి?" అని ఆమె నిలదీశారు.రాష్ట్ర విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని నిర్మాణ బాధ్యత పూర్తిగా కేంద్రానిదేనని షర్మిల స్పష్టం చేశారు. సెక్షన్ 94(3ఎ) ప్రకారం కేంద్రం ఎంత ఖర్చయినా భరించాల్సి ఉందన్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం మర్చిపోయిందా..? అని ప్రశ్నించారు. రాజధాని కోసం కేంద్రం ఇస్తున్న అప్పులను 'ముష్టి'గా అభివర్ణించారు. హక్కుగా రావాల్సిన నిధుల కోసం అసెంబ్లీలో ఎందుకు తీర్మానం చేయడం లేదని ఆమె నిలదీశారు.ప్రధాని మోదీ గతంలో అమరావతికి 'చెంబుడు నీళ్లు, తట్టెడు మట్టి' ఇచ్చారు... బీజేపీ ఇస్తున్న అరకొర సాయంతోనే రాజీపడదామా? అని ఆమె ఘాటుగా విమర్శించారు. నిధులు అడగకుండా కేవలం చట్టబద్ధత పేరుతో కాలక్షేపం చేస్తూ రాజధాని నిర్మాణ భారాన్ని ఏపీ ప్రజల నెత్తిపై వేయడం సరైంది కాదని మండిపడ్డారు.ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ భవిష్యత్తులో జగన్ వంటి వారు వచ్చినా రాజధాని మారకుండా ఉండేందుకు ఉపయోగపడవచ్చు కానీ, నిధులు లేకుండా అమరావతి కల సాకారం కాదని షర్మిల స్పష్టం చేశారు.

## ' ఆ ఆడియోలను నేషనల్ ఫోరెన్సిక్‌కు పంపాలి'

దళితుల గురించి దళిత సంఘాల గురించి అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావుపై ఫిర్యాదు చేయడానికి ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్‌కు వైఎస్సార్‌సీపీ నేతలు వెళ్లారు. అయితే దీనికి సంబంధించి కౌంటర్‌ఫైల్ ఇవ్వడానికి సీఐ బాజీలాల్ నిరాకరించారు. దాంతో వైఎస్సార్‌సీపీ నేతలు, సీఐ మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలోనే సీఐ తీరును మాజీ ఎంపీ భరత్ నిలదీశారు. దీనిలో భాగంగా మీడియాతో భరత్ మాట్లాడుతూ.. ' దళితుల గురించి దళిత సంఘాల గురించి ఆడియోలో ఆదిరెడ్డి అభ్యంతరకరంగా మాట్లాడారు. నిష్పక్షపాతంగా ఎంక్వయిరీ జరగాలని డిమాండ్ చేశాం. ఆడియోలో అప్పారావు ఎస్సీ వర్గాల పట్ల మాట్లాడిన తీరు చూస్తే అత్యంత దారుణంగా ఉంది. ఆదిరెడ్డి అప్పారావు ఆడియోలను నేషనల్ ఫోరెన్సిక్‌కు పంపాలి. ప్రత్యేకంగా ఈ వ్యవహారంపై ఎంక్వయిరీ వేసి నిజానిజాలు నిర్ధారించాలి. లేదంటే ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం. గంటసేపు వాగ్వాదం చేస్తే అకనాలెడ్జిమెంట్ కాపీఇచ్చారు' అని స్పష్టం చేశారు.

## రాజధాని అమరావతిలో నిర్మాణాలను 2028 కల్లా పూర్తి చేస్తాం

అడుగులు వేస్తోంది.ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. ఐదున్నరకోట్ల మంది ఆంధ్రుల ఆకాంక్షకు ఈ సభ ప్రతిరూపమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రగతికి ఎదురయ్యే సవాళ్లను శాశ్వతంగా తొలగించే యజ్ఞమని, ఈ పవిత్ర యజ్ఞంలో భాగస్వామ్యమయ్యే భాగ్యం మనందరికీ లభించిందన్నారు. 2014లోనే రాష్ట్రాన్ని తీరం చేర్చే బాధ్యతను ప్రజలు చంద్రబాబుకు అప్పగించారని, ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం అమరావతిని పక్కనపెట్టి మూడు రాజధానులంటూ అయోమయానికి గురిచేసిందని గుర్తుచేశారు. దీనివల్ల భూములిచ్చిన రైతులతో పాటు రాష్ట్రం కూడా తీవ్రంగా నష్టపోయిందని, మళ్లీ అలాంటి తప్పు జరగకూడదని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. అమరావతిని రాజధానిగా 2014లోనే అన్ని పార్టీలు అంగీకరించినా.. గత ప్రభుత్వం క్రియేట్ చేసిన అయోమయంలో ఇప్పటివరకూ రాజధానికి చట్టబద్ధత లేకుండా, రాకుండా ఆగిపోయిందన్నారు. అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో అమరావతికి చట్టబద్ధత తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.అమరావతి చట్టబద్ధతకు రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ రోజు ఏర్పాటు చేసిన ప్రత్యేక అసెంబ్లీ సమావేశంలో అమరావతి చట్టబద్ధత తీర్మానంపై చర్చించిన సభ్యులు ..ఇందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీంతో ఈ తీర్మానాన్ని కేంద్రానికి పంపనున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజధాని అమరావతిలో నిర్మాణాలను 2028కల్లా పూర్తి చేస్తామని చెప్పారు. ప్రధాని మోదీ సమక్షంలో రాజధాని భవనాలను ప్రారంభిస్తామని చంద్రబాబు వెల్లడించారు.ఏపీ భవిష్యత్ కోసం పవన్ కళ్యాణ్ చేసిన కృషిని మర్చిపోలేమని సీఎం చంద్రబాబు అన్నారు. అమరావతి చట్టబద్ధత తీర్మానం పై చర్చ సందర్భంగా అసెంబ్లీ లో ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికల సమయాన్ని గుర్తు చేశారు.రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఏపీలో ఎన్నికలు జరిగాయన్నారు. ఆ సమయంలో రాష్ట్ర భవిష్యత్ కోసం తాను మాత్రం 2014లో ఎన్నికల్లో తాను పోటీ చేయనని చెప్పారు. బీజేపీ, టీడీపీకి మద్దతు ఇస్తానని తెలిపారు. అప్పుడు పవన్ తీసుకున్న నిర్ణయంతో విభజనతో నష్టపోయిన ఏపీకి రెండు పార్టీల పొత్తుతో అధికారంలోకి వచ్చామన్నారు. 2014-19లో అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేశామని చంద్రబాబు పేర్కొన్నారు. ఆ తర్వాత 2024 ఎన్నికలకు ముందు కూడా పవన్ కళ్యాణ్ చాలా మద్దతు ఇచ్చారన్నారు. తాను జైల్లో ఉంటే బీజేపీ, టీడీపీ, జనసేనన కలిపి కూటమికి పురుడు పోశారని గుర్తు చేశారు. రెండు సార్లు పవన్ చేసిన కృషిని నిండు సభలో మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని సీఎం చంద్రబాబు తెలిపారు.భవిష్యత్తులో అమరావతి కి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలంటే చట్టబద్ధత కల్పించాలని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.అమరావతి చట్టబద్ధత తీర్మానంపై రాష్ట్ర అసెంబ్లీలో జరిగిన చర్చలో ఆయన పాల్గొన్నారు. అమరావతి నుంచే శాతవాహనులు పాలించారని చంద్రబాబు గుర్తు చేశారు. ప్రజా రాజధాని అమరావతి అని కొనియాడారు. బ్రిటీష్ వారి మ్యూజియంలో ఇప్పటికీ అమరావతి గ్యాలరీ ఉందని స్పష్టం చేశారు. శాతవాహనుల కాలంనాటి అమరావతి విశేషాలను గ్యాలరీలో భద్రపర్చారని పేర్కొన్నారు. శాతవాహనుల కాలం తర్వాత తెలుగు వాళ్ల మనుగడను కోల్పోయారని, అప్పటి నుంచి మదరాసీలు అని పిలిచారని చంద్రబాబు గుర్తు చేశారు.ప్రత్యేక రాష్ట్రం కావాలని పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేశారని, అందువల్లే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందన్నారు. పొట్టి శ్రీరాముల వల్లే తొలి భాషా ప్రయుక్త రాష్ట్రం ఏర్పడిందని చెప్పారు. అప్పుడే విజయవాడ రాజధాని అయి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదన్నారు. టీడీపీ ఆవిర్భావంతోనే మదరాసీ అనే ముద్రపోయిందని చెప్పారు. ఒక ప్రాంతీయ పార్టీ ఫ్రంట్ పేరుతో జాతీయ స్థాయిలో చక్రం తిప్పిందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో నేడు ఒక చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. రాజధాని అమరావతికి శాశ్వత చట్టబద్ధత కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. దీనికోసం, ఈ ఉదయం ఆంధ్రప్రదేశ్ శాసనసభ ప్రత్యేకంగా సమావేశమైంది. సభ ప్రారంభం కాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిని ఏకైక రాజధానిగా గుర్తిస్తూ, దానికి చట్టబద్ధత కల్పించాలని కోరుతూ కీలక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. గత ఐదేళ్లుగా సాగుతున్న రాజధాని అనిశ్చితికి తెరదించి, ప్రజల్లో భరోసా నింపడమే ఈ తీర్మాన ప్రధాన ఉద్దేశ్యం.అసెంబ్లీలో ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించిన అనంతరం, దీనిని కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నారు. రాజ్యాంగబద్ధంగా అమరావతికి పూర్తిస్థాయి చట్టబద్ధత లభిస్తే, భవిష్యత్తులో రాజకీయ మార్పులు జరిగినప్పటికీ రాజధాని విషయంలో ఎటువంటి ఆటంకాలు కలగవని ప్రభుత్వం భావిస్తోంది.ఈ సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. ఏపీకి ఒక శాశ్వత రాజధాని నిర్మాణం అనేది రాష్ట్ర భవిష్యత్తుకు అత్యంత అవసరమని, ఆ సంకల్పంతోనే ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకున్నారని ప్రశంసించారు. "ప్రభుత్వాలు మారినప్పుడల్లా రాజధాని వంటి కీలక నిర్ణయాలు మారకూడదు. అది రాష్ట్ర అభివృద్ధికి గొడ్డలి పెట్టు" అని ఆయన అన్నారు. అమరావతి కేవలం ఒక నగరం మాత్రమే కాదని, అది ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవ చిహ్నమని ఆయన పేర్కొన్నారు.అందుకే ప్రభుత్వం బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుంచే తల్లికి పౌష్టిక ఆహారం అందిస్తోందన్నారు. తాజాగా బ్రేక్ ఫాస్ట్ స్కీంను కూడా ప్రారంభించామన్నారు. ప్రభుత్వం ఎంత మంచి ప్రణాళికలు చేసినా.. అమలు చేయాల్సింది అంగన్‌వాడీ టీచర్లు మాత్రమేనని సూచించారు. అందుకే ఈ ప్రభుత్వం మీపై గురుతర బాధ్యత పెట్టిందన్నారు.అంగన్‌వాడీ చిన్నారులను సొంత బిడ్డల్లా చూసుకుని వారికి పౌష్టికాహారం అందించాలన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్‌కు మొబైల్ ఫోన్లు సీఎం పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో ఉండటానికి వీల్లేదని, సొంత భవనాలు నిర్మించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అంగన్‌వాడీ సిబ్బందిని ప్రభుత్వం కుటుంబ సభ్యుల్లా భావిస్తోందని మీ సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చిస్తున్నామన్నారు. ఏ మాత్రం ఆర్థిక వెసులుబాటు కలిగినా ముందుగా మీ సమస్యలనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీం, చైల్డ్ వెల్ఫేర్ కమిషన్ చైర్మన్ సీతా దయాకర్‌రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మూసీ నదీ తీరాన రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో మచిలేశ్వర స్వామి, ఓంకారేశ్వర స్వామి ఆలయాల సముదాయం పునర్నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం భూమి పూజ చేశారు.ద వేదపండితుల మంత్రోచ్ఛరణలు, శంఖునాదాలు, గంటానాదాల మధ్య శంకుస్థాపన చేశారు.

## అభివృద్ధి చేశాం కాబట్టే ఆ ప్రాంతం ఐదో స్థానంలో ఉంది

ఇప్పుడు ఐదో స్థానంలో ఉందని పేర్కొన్నారు. రాయలసీమను హార్టికల్చర్ ద్వారా డెవలప్ మెంట్ చేశామని చెప్పారు. ఉత్తరాంధ్ర కు చాలా కంపెనీలను సీఎం చంద్రబాబు తీసుకొచ్చారని గుర్తు చేశారు.రాజధానిగా అమరావతి ఉంటుందని 2019-24 ఎన్నికలకు ముందు వైఎస్ జగన్ చెప్పలేదా అని ప్రశ్నించారు. రాజధాని వల్ల చాలా మంది జీవితాల్లో మార్పులు వచ్చాయన్నారు. రాజధానిగా అమరావతిని చేయడం వల్లే అక్కడి భూముల ధరలు పెరిగాయన్నారు. ప్రపంచం మొత్తం ఆశ్చర్యపోయేలా ఏపీ రాజధానిని నిర్మించేందుకు సీఎం చంద్రబాబు చాలా కష్టపడుతున్నారని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. వైసీపీ అధినేత మాజీ సీఎం జగన్ పై మంత్రి నారా లోకేశ్ సెటైర్లు వేశారు. ఈ మేరకు ఆయన తాజాగా మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు.రాజధానిని మార్చాలనే ఆలోచన ప్రపంచంలో జగన్‌కు తప్ప ఎవరికీ రాదని అభిప్రాయపడ్డారు. జగన్‌కు ఆత్మలతో మాట్లాడే అలవాటు ఉందని, రేపు అమరావతిని నేనే కట్టానని జగన్ చెప్పినా ఆశ్చర్యం లేదని విమర్శించారు. జగన్ పాదయాత్రతో చంద్రబాబుకు సినిమా చూపిస్తానంటున్నారు.. జగన్‌కు ప్రజలు చూపించిన బ్లాక్‌బస్టర్ సినిమా సరిపోలేదేమోనని చురకలంటించారు.అమరావతి తీర్మానానికి రాజధాని రైతులు, రాష్ట్ర ప్రజలు ఆనందిస్తున్నారు.. రాష్ట్రంలో మరోసారి తుగ్లక్ చర్యలు చూసేందుకు ప్రజలు సిద్ధంగా లేరని మండిపడ్డారు. ఈ రాత్రికి అసెంబ్లీ తీర్మానం కేంద్రానికి వెళు _ంది.. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే 'అమరావతి'కి చట్టబద్ధత రావొచ్చని మంత్రి నారా లోకేశ్ తెలిపారు.అమరావతిని ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా గుర్తిస్తూ చట్టబద్ధత కల్పించేందుకు అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశమైతే, వైసీపీ సభ్యులు హాజరుకాకపోవడాన్ని మంత్రి నారా లోకేశ్ తప్పుబట్టారు. కేవలం 11 మంది ఎమ్మెల్యేలు ఉన్న ఆ పార్టీకి రాజధానిపై ఎంత చిత్తశుద్ధి ఉందో ఈ వైఖరితోనే అర్థమవుతోందని విమర్శించారు. వైసీపీలో సజ్జల రామకృష్ణారెడ్డి పాత్ర ఏమిటో, ఆయన జ్ఞానం ఎంతో అందరికీ తెలుసని ఎద్దేవా చేశారు.పాదయాత్ర ద్వారా చంద్రబాబు గారికి 'సినిమా చూపిస్తా' అని వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలను లోకేశ్ చమత్కరించారు. "గత ఎన్నికల్లో ప్రజలు జగన్‌కు చూపించిన బ్లాక్‌బస్టర్ సినిమా (11 సీట్లు) ఇంకా సరిపోలేదేమో.. ఆయన ఇప్పుడు చూపిస్తానంటున్న సినిమా 11 రోజులు కూడా ఆడదు" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రజలు మరోసారి 'తుగ్లక్' చర్యలను చూసేందుకు సిద్ధంగా లేరని, అమరావతి తీర్మానాన్ని రాష్ట్రమంతా హర్షిస్తోందని చెప్పారు.అసెంబ్లీ ఆమోదించిన తీర్మానం ఈ రాత్రికి నేరుగా ఢిల్లీకి వెళుతుందని లోకేశ్ తెలిపారు. ఏప్రిల్ 1న కేంద్ర కేబినెట్ భేటీలో ఈ బిల్లుకు ఆమోదం లభించే అవకాశం ఉందని... ఏప్రిల్ 2న ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఈ బిల్లును ప్రవేశపెట్టనున్నారని వెల్లడించారు. అసెంబ్లీకి రాకుండా తప్పించుకున్న వైసీపీ నేతలు, ఏప్రిల్ 2న పార్లమెంట్‌లో ఈ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు అక్కడైనా తమ వైఖరిని స్పష్టం చేస్తారా? లేక అక్కడ కూడా ముఖం చాటేస్తారా? అని లోకేశ్ ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయాలే ముఖ్యమనుకునే వారికి పార్లమెంట్ వేదికగా సమాధానం లభిస్తుందని ఆయన అన్నారుఅమరావతిని చట్టబద్ధ రాజధానిగా ప్రకటించడం కేవలం రాజధాని రైతులకు మాత్రమే కాదు, మొత్తం రాష్ట్ర ప్రజలకు శుభవార్త అని మంత్రి నారా లోకేశ్ అన్నారు. శాసనసభలో అమరావతికి చట్టబద్ధత కల్పించే తీర్మానంపై చర్చ జరుగుతున్న సమయంలో మీడియా చిట్‌చాట్‌లో ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో ఇంత ముఖ్యమైన చర్చ జరుగుతుంటే... వైసీపీ అధినేత జగన్ బెంగళూరుకు వెళ్లిపోయారని విమర్శించారు. "జగన్‌కు ఆత్మతో మాట్లాడే అలవాటు ఉంది. రాత్రి ఆత్మ ఏం చెబితే... ఉదయాన్నే జగన్ అదే మాట్లాడతాడు" అని లోకేశ్ ఎద్దేవా చేశారు. ఎప్పుడు ఏ ఆత్మతో మాట్లాడి ఏం చెబుతాడోనని వైసీపీ శ్రేణులు ఆందోళన చెందుతున్నాయని వ్యంగ్యం ప్రదర్శించారు. పరామర్శల పేరుతో వివాదాలు సృష్టిస్తున్నాడని దుయ్యబట్టారు. ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలకు మాత్రమే రాజధానిపై చర్చించే అర్హత ఉందని అన్నారు. "సజ్జల వంటి వ్యక్తులు అమరావతి గురించి మాట్లాడితే... వైసీపీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు కూడా మాట్లాడాలి" అని చెప్పారు.వైసీపీ హయాంలో జగన్ పర్యటనల సమయంలో... పరదాలు కట్టడం, చెట్లు నరికేయడం వంటివి ఇప్పుడు లేవని, ప్రజలు హ్యాపీగా ఉన్నారని లోకేశ్ అన్నారు. గతంలో ఇలాంటి ప్రోటోకాల్ ఎక్కువగా ఉపయోగించేవారని, ఇప్పుడు కేవలం అవసరమైన ప్రోటోకాల్ మాత్రమే కొనసాగుతోందని చెప్పారు.ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో గత ఐదేళ్లుగా అనిశ్చితిగా ఉన్న రాజధాని అంశం ఇప్పుడు ఒక నిర్ణయాత్మక దశకు చేరుకుంది.

## ప్రజాభిప్రాయాన్ని దృష్టిలో పెట్టుకోకుండా నియంతృత్వంగా వ్యవహరించారు

ఏ ప్రాంతానికో, కొద్దిమంది ప్రజలకో పరిమితం కాదు. గత పాలకులు రైతులపై దాష్టీకానికి పాల్పడ్డారు. అప్రజాస్వామికంగా వ్యవహరించారుప్రజలు ఇచ్చిన అద్భుతమైన మద్దతుతో బాధ్యతగా వ్యవహరించాల్సింది పోయి చాలా నిర్లక్ష్యం చేసి దౌర్జన్యాలకు పాల్పడ్డారురాష్ట్ర విభజన బిల్లుపై తీర్మానాన్ని వ్యతిరేకించినప్పుడు ఆనాడు నేను స్పీకర్ గా ఉన్నానుప్రజాభిప్రాయాన్ని దృష్టిలో పెట్టుకోకుండా నియంతృత్వంగా వ్యవహరించారని ఆనాటి తీర్మానంలో పేర్కొన్నాంఎంతోమంది మహానుభావులు త్యాగం చేసి సాధించుకున్న తెలుగు రాష్ట్రాన్ని విభజించటం వల్ల చాలా నష్టం జరిగిందిఒక్కరి వల్లే అభివృద్ధి జరగదు. అంతా కలిసి బలపర్చుకున్న నాయకత్వంతోనే ఆ అభివృద్ధి సాధ్యం అవుతుందిఅమరావతిని అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చేసుకోవాల్సి ఉంది. దీనికి చంద్రబాబు లాంటి నేతల బాధ్యతాయుతమైన నాయకత్వం అవసరం అమరావతి ఆంధ్రప్రదేశ్ కు శాశ్వత రాజధానిగా నిలిచిపోవాలన్నది మా అభిప్రాయం.జనసేన తరపున అమరావతికి చట్టబద్ధత కల్పించేలా కేంద్రానికి పంపుతున్న ఈ తీర్మానానికి పూర్తి మద్దతు ఇస్తున్నాంఅమరావతి రాజధాని కోసం పోరాడుతున్న రైతులను పరామర్శించేందుకు జనసేన అధినేత, పవన్ వస్తుంటే గత ప్రభుత్వం ముళ్ల కంచెలు వేసి అడ్డుకున్న తీరును నాదెండ్ల మనోహర్ గుర్తు చేశారు. ప్రజాస్వామ్యంలో ఒక నాయకుడిని ప్రజల వద్దకు వెళ్లకుండా ఇబ్బంది పెట్టడం అత్యంత దారుణమని ఆయన మండిపడ్డారు.రాష్ట్ర విభజనతో జరిగిన తీరని నష్టాన్ని పూడ్చుకునేందుకు రాజధాని కోసం అమరావతి రైతులు తమ భూములను త్యాగం చేశారని... అమరావతి అనేది కేవలం ఒక ప్రాంతం కాదు, అది రాష్ట్ర ప్రజలందరి మనోభావాలకు సంబంధించిన విషయమని నాదెండ్ల పేర్కొన్నారు. మూడు రాజధానుల పేరుతో జగన్ చేసిన అరాచకాలు, రాష్ట్ర అభివృద్ధిని వెనక్కి నెట్టాయని ఆయన విమర్శించారు.స్వతంత్ర భారత చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా అమరావతి రైతులు దాదాపు 1631 రోజులు నిరంతరాయంగా పోరాటం చేశారని నాదెండ్ల కొనియాడారు. రాజ్యాంగ ప్రక్రియను విస్మరించి గత ప్రభుత్వం తీసుకున్న తుగ్లక్ నిర్ణయాలపై మహిళలు చంటి బిడ్డలను ఎత్తుకుని రోడ్లపైకి వచ్చి చేసిన పోరాటం మరువలేనిదని ఆయన భావోద్వేగానికి లోనయ్యారు. రాజధాని అమరావతిపై చట్టబద్ధత తీర్మానం ఆ రైతుల త్యాగాలకు దక్కిన గౌరవమని అన్నారు.అమరావతి రాజధానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వస్తే ముళ్ల కంచెలు వేసి అడ్డుకున్నారని మంత్రి నాదెండ్ల మానోహర్ గుర్తు చేశారు.అమరావతి చట్టబద్ధత తీర్మానంపై అసెంబ్లీలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా గత ప్రభుత్వం హయాంలో జరిగిన సంఘటనలపై మండిపడ్డారు. రైతులను పరామర్శింకుండా అడ్డుకుని ఇబ్బంది పెట్టారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రజల మనోభావాలకు సంబంధించిన విషయం అమరావతి అని తెలిపారు. విభజనతో రాష్ట్రానికి తీరని నష్టం జరిగిందని, దాన్ని పూడ్చుకునేందుకు రైతులు చాలా త్యాగం చేశారన్నారు. మూడు రాజధానుల పేరుతో జగన్ చేసిన అరాచకాలు ప్రజలందరికీ తెలుసని ఎద్దేవా చేశారు.అధికారంలోకి రాగానే రాజ్యాంగ ప్రక్రియను మర్చిపోయిందని విమర్శించారు. వైఎస్ జగన్ నిర్ణయంపై వ్యతిరేక వచ్చి రైతులు దాదాపు 16,31 ఒజులు పోరాటం చేశారన్నారు.

## పామర్రు పోలీస్ స్టేషన్ సీసీ టీవీ ఫుటేజ్‌లు రిలీజ్ చేసి పోలీసులే నిరూపించుకోవాలి

పామర్రు నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో, ఆ నియోజకవర్గం పార్టీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్‌తో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీఐ, ఎస్సైలు మహిళా హోంగార్డుతో సుప్రియ మీద దాడి చేయించింది వాస్తవం కానప్పుడు.. సంఘటనకు సంబంధించిన పూర్తి వీడియోలను 24 గంటల్లో మీడియాకు రిలీజ్ చేయాలని తేల్చి చెప్పారు. బాధితురాలి సోదరుడు తేజ దొంగతనం చేసినట్టు ఆధారాలున్నాయని చెబుతున్న పోలీసులు వాటిని ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించారు. కృష్ణా జిల్లా పోలీసుల పేరుతో మీడియా వాట్సాప్ గ్రూప్‌లకు నోట్ రిలీజ్ చేసి ఊరుకుంటే వారు చేసిన తప్పులు ఒప్పులైపోవని స్పష్టం చేశారు. పోలీసుల తప్పేమీ లేదని నిరూపిస్తే వారికి క్షమాపణలు చెప్పడానికి తాను సిద్ధమని పేర్ని నాని ప్రకటించారు. సుప్రియ కుటుంబానికి న్యాయం జరిగే వరకు వైయస్సార్‌సీపీ అండగా ఉంటుందని కైలే అనిల్ కుమార్ స్పష్టం చేశారు. బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోకపోతే ఎన్‌హెచ్చార్సీలో ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. పోలీసుల అండతో ఎమ్మెల్యే పామర్రు నియోజకవర్గాన్ని పేకాటకు అడ్డాగా మార్చేశారని కైలే అనిల్ కుమార్ ధ్వజమెత్తారు. జుజ్జువరపు సుప్రియ అనే నర్సింగ్ విద్యార్థిని మీద పోలీసులు అక్రమంగా హత్యాయత్నం కేసు పెట్టి రిమాండ్ కి పంపారు. అయితే అంతకు ముందు సీఐ, ఎస్సై ఆమె పట్ల అనుచితంగా వ్యవహరించలేదని, ఆమెకు ఎలాంటి గాయాలు కాలేదు కాబట్టి 108 వాహనంలో తీసుకెళ్ల లేదని సిబ్బంది చెప్పినట్టు పోలీసులు తమ లేఖలో వివరించారు. బాధితురాలు సుప్రియ దళిత కులానికి చెందినది అయితే మహిళా హోంగార్డు కూడా ఎస్టీయే అంటూ చెప్పుకొచ్చారు. ఆమెకున్న అరకొర పరిజ్ఞానంతో పోలీసులను బెదిరించిందని అందులో వివరించారు. పోలీసులు ఈ లేఖలో పేర్కొన్నవన్నీ నిజాలే అయితే సంఘటన జరిగిన 21వ తేదీ శనివారం మధ్యాహ్నం నుంచి ఆదివారం మధ్యాహ్నం వరకు పోలీస్ స్టేషన్ వీడియో ఫుటేజ్ మీడియాకు రిలీజ్ చేయాలి. వారు చెప్పినట్టు జుజ్జువరపు సుప్రియ పోలీసుల మీద దాడి చేసి హోంగార్డు మీద హత్యాయత్నం చేసి ఉంటే నేను పోలీసులకు క్షమాపణలు చెప్పడానికి సిద్ధం. నేను ప్రెస్‌మీట్ పెట్టిన 24 గంటల గడవక ముందే ఎలాగైతే ఈ నోట్‌ను మీడియాకు రిలీజ్ చేశారో.. అదేవిధంగా ఆ వీడియోలను కూడా ఈ ప్రెస్‌మీట్ తర్వాత 24 గంటల్లోపు మీడియాకు వాట్సాప్ చేయాలి. యువతి తమ్ముడు తేజ దొంగతనం చేసినట్టు సీసీ టీవీ ఫుటేజ్ ఉందని చెబుతున్న పోలీసులు, వాటిని కూడా బయట పెట్టాలి. ఆధారాలుంటే సొమ్ము రికవరీ చేశారా? రాష్ట్ర చరిత్రలో గతంలో ఎక్కడైనా పేషెంట్‌ని తీసుకెళ్లకపోవడానికి కారణాలను వివరిస్తూ సంతకం పెట్టిన సందర్భం ఉందా? కానీ ఈ కేసులో జరిగింది. పోలీసులు తప్పుడు సాక్ష్యాలు సృష్టించి వారి కుటుంబాన్ని ఇబ్బంది పెట్టాలని చూడటం సిగ్గుచేటు. చేయొద్దని ప్రధాని నరేంద్రమోదీ విజ్ఞప్తి చేశారు.

## అమరావతికి చట్టబద్ధతతో భావితరాలకు భరోసా

చేయించడం అభినందించ దగ్గ విషయమని, ఈ తీర్మానం భావితరాలకు భరోసానిస్తుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ల్యాండ్ పూలింగ్ విధానంలో 33 వేల ఎకరాలు సేకరించడం చరిత్రలో మొట్టమొదటిసారన్నారు. ఇది సీఎం చంద్రబాబుకే సాధ్యమని కొనియాడారు. అమరావతికి స్వాగతిస్తున్నానని, ఇక్కడే ఇల్లు కట్టుకున్నానని మభ్యపెట్టి, అధికార గర్వంతో మూడు ముక్కలాట ఆడుతూ ప్రజలను భయభ్రాంతులకు, గందరగోళాలకు గురిచేశారని జగన్ పై మంత్రి సవిత మండిపడ్డారు. అమరావతికి చట్టబద్ధతకు శనివారం నిర్వహించిన ప్రత్యేక అసెంబ్లీ సమావేశంలో తీర్మానానికి మద్దతుగా ఆమె మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తరవాత అప్పులతో నవ్యాంధ్ర ప్రదేశ్ ఏర్పడిందన్నారు. ముఖ్యమంత్రిగా సీఎం చంద్రబాబు ప్రమాణా స్వీకారం చేసిన రోజున లోటు బడ్జెట్ తో పాటు కనీసం కూర్చోడానికి కుర్చీలు కూడా లేవన్నారు. సమర్థవంతమైన నాయకత్వంలో ఏపీ 2014-19 మధ్య కాలంలో అభివృద్ధి పథం వైపు దూసుకెళ్లిందన్నారు. సీమాంధ్ర ప్రజల నూతన రాజధాని అమరావతిని సీఎం చంద్రబాబు ఎంపిక చేసినప్పుడు ప్రపంచం నలుమూలల నుంచి ప్రశంసలు వెల్లువెత్తాయన్నారు. సీఎం చంద్రబాబు పిలుపునకు స్పందిస్తూ...రాజధాని నిర్మాణానికి ఆ ప్రాంత రైతులు ల్యాండ్ పూలింగ్ ద్వారా స్వచ్ఛందంగా 34 వేల ఎకరాలు అందజేశారని, వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. రాజధాని నిర్మాణానికి ల్యాండ్ పూలింగ్ లో భూములు సేకరించిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. చరిత్రలో ఎక్కడా ఇలా ల్యాండ్ పూలింగ్ పద్ధతిలో భూములు సేకరించిన దాఖాలాల్లేవన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడి చేతుల మీదుగా అమరావతికి శంకుస్థాపన జరిగిందన్నారు. ఆయన దేశంలో ముఖ్యమైన నదుల్లో జలాలు, పుణ్యక్షేత్రాలకు చెందిన మట్టిని అందజేసి అమరావతి నిర్మాణానికి అందజేసి దీవెనలు అందజేశారన్నారు. అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించేలా అసెంబ్లీ తీర్మానం అభినందించదగ్గ విషయమని, ఈ తీర్మానం భావితరాలకు భరోసానిస్తుందని మంత్రి సవిత తెలిపారు. నవ్యాంధ్ర ప్రజల్లో సంతోషం వ్యక్తమవుతోందని, ముఖ్యంగా పెట్టుబడిదారుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయని అన్నారు. అమరావతి నిర్మాణంపై మాట చెప్పడమే చేసి చూపుతున్నారు సీఎం చంద్రబాబును కొనియాడారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రానికి ప్రాణ త్యాగాలు చేసిన అమరజీవి పొట్టి శ్రీరాముల విగ్రహాన్ని ఇటీవల ఆవిష్కరించుకున్నామని, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు అందుబాటులో ఉండేలా రాజధాని అమరావతిని నిర్మిస్తున్నారని తెలిపారు. ఒకవైపు అమరావతి రాజధానిని నిర్మిస్తూనే, మరో వైపు రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలను కూడా సీఎం చంద్రబాబు అభివృద్ధి చేస్తున్నారన్నారు. ప్రాంతాల వారీగా హార్టీకల్చర్ హబ్, సిరికల్చర్ హబ్, పారిశ్రామిక హబ్, టెక్స్ టైల్స్ హబ్, లాజిస్టిక్స్ హబ్ గా అభివృద్ధి చేస్తున్నారన్నారు. రాజధాని ప్రాంతం సంపద సృష్టించడమే కాకుండా ఉద్యోగాల కల్పనకు కీలకం కానుందన్నారు. 30 వేల ఎకరాల్లో అమరావతి రాజధాని ఉండాలని ఇదే అసెంబ్లీలో ప్రతిపక్షంలో కూర్చొన్న జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారని మంత్ర సవిత గుర్తు చేశారు. 'అమరావతిని నేను స్వాగతిస్తున్నాను... నేను ఒప్పుకుంటున్నాను... ఇల్లు కూడా కట్టుకున్నాను' అని ప్రజలను నమ్మించారన్నారు. 2019 ఎన్నికల సమయంలో ఎక్కడ సభ జరిగినా ఇదే మాట చెపుకుంటూ వచ్చారన్నారు. జగన్ తీరును ఎండగడుతూ ఆనాడు టీడీపీ, బీజేపీ, జనసేన, ప్రజా సంఘాలతో రాజధాని ప్రాంత రైతుల పెద్ద ఎత్తున నిరసన తెలిపారన్నారు.

## డోన్ మున్సిపాలిటీలో స్పెషల్ ఆఫీసర్‌గా ఆర్డీఓ నరసింహులు బాధ్యతల



**డోన్ టౌన్,మార్చి 28,(సీమ కిరణం న్యూస్):** డోన్ మున్సిపాలిటీలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆర్డీఓ స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మేనేజర్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని ఆర్డీఓ తెలిపారు. పట్టణంలో పారిశుధ్యం, తాగునీరు, మౌలిక వసతుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది అధికారులు ఆర్డీఓకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## డోన్ లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం






**డోన్ టౌన్, మార్చి 28,(సీమ కిరణం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం డోన్ మున్సిపల్ కార్యాలయం నుంచి గాంధీ సర్కిల్ వరకు ర్యాలీ గా వెళ్ళి పరిసర ప్రాంతాల స్వచ్ఛత మరియు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో డోన్ మున్సిపల్ స్పెషల్ అధికారి ఆర్ డి ఓ నరసింహులు, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్, సోషల్ వర్కర్ రఫి, మున్సిపల్, మెప్మా మరియు సచివాలయాల సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## డోన్ లో బార్ అసోసియేషన్ కుకొత్త కమిటీ ఎన్నిక







**డోన్ టౌన్, మార్చి 28,(సీమ కిరణం న్యూస్):** డోన్ బార్ అసోసియేషన్ నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్ గా శ్రీనివాసులు ప్రెసిడెంట్ గా నాగరాజ్ గౌడ్, జనరల్ సెక్రెటరీగా శివరామకృష్ణ, జాయింట్ సెక్రటరీగా సైదాబీ, ట్రెజరర్ గా కుమారి ఎన్నికయ్యారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదుల సంక్షేమం, వృత్తి అభివృద్ధికి కోసం కొత్త కమిటీ కృషి వేస్తుందని పలువురు న్యాయవాదులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికైన వారందరికీ అభినందనలు తెలిపారు.

## దాతల సహాయంతో గ్రంథాలయాలను అభివృద్ధి చేస్తాం

చైర్మన్ మేకపాటి శాంతి కుమారి




**ఆత్మకూరు, మార్చి 28, (సీమకిరణం న్యూస్) :** ఆత్మకూరు లోని గ్రంథాలయాన్ని ఉమ్మడి నెల్లూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మేకపాటి శాంతి కుమారి తనిఖీ చేశారు. లైబ్రరీలోని పుస్తకాలను పరిశీలించి ఇక్కడ ఉన్న పుస్తకాల వివరాలను మరియు గ్రంథాలయానికి వచ్చే పాఠకుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయాన్ని డిజిటల్ వ్యవస్థగా మార్చేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రస్తుతం జిల్లాలో ఉండే గ్రంథాలయాల పరిస్థితి తెలుసుకునేందుకు నేడు ఆత్మకూరు లోని గ్రంథాలయాన్ని సందర్శించినట్టు ఆమె తెలిపారు. మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో గ్రంథాలయ వ్యవస్థను అభివృద్ధి పథంలో తీసుకువస్తామని అలాగే గ్రంథాలయాల్లో కావలసిన సౌకర్యాలను అందించేందుకు దాతలు ముందుకు రావాలని ఆమే కోరారు. ఆత్మకూరులో గ్రంథాలయాన్ని సందర్శించిన సమయంలో కూటమినేతలైన బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ మల్లికార్జున రెడ్డి, జనసేన ఆత్మకూరు పట్టణ అధ్యక్షు సురేంద్ర, జనసేన నేత రాఘవేంద్ర,ఆత్మకూరు గ్రంథాలయ అధికారి శ్రీనివాసరాజు, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలుగు భారతి సేవ సమితి సభ్యులు హాజరయ్యారు.

## డోన్‌లో 10వ తరగతి పరీక్షా కేంద్రాలపై డీఈఓ ఆకస్మిక తనిఖీలు





**డోన్ టౌన్, మార్చి 28,(సీమ కిరణం న్యూస్) :** డోన్ మండలంలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షల ఏర్పాట్లను జిల్లా విద్యాశాఖ అధికారి (డి ఈ ఓ) జనార్దన్ రెడ్డి శనివారం ఉదయం సమీక్షించారు. ఉదయం 8 గంటలకు పోలీస్ స్టేషన్ వద్ద హాజరై ప్రశ్నాపత్రాల పెట్టెలను పరిశీలించారు.ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు మరియు విభాగ అధికారులకు అవసరమైన సూచనలు అందజేశారు. అనంతరం డోన్ మండలంలోని నారాయణ స్కూల్, శ్రీ సుధా స్కూల్, జడ్పీ గర్ల్స్ హై స్కూల్‌లను ఆకస్మికంగా తనిఖీ చేసి ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు.పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి అంతరాయం లేకుండా నిర్వహించాలని, విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా చూడాలని డీఈఓ సూచించారు. అలాగే పరీక్షా కేంద్రాల్లో సరైన గాలి, వెలుతురు, వెంటిలేషన్ సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీలలో డీఈఓతో పాటు ఎం ఈ ఓ,1 ప్రభాకర్, ఎం ఈ ఓ-2 రఘు నాయక్ పాల్గొన్నారు.



## సిద్ధన గట్టులో గిరక బండి పోటీలు



**వెల్దుర్తి, మార్చి 28, (సీమకిరణం న్యూస్) :** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం సిద్ధన గట్టు గ్రామం నందు శ్రీరామనవమి సందర్భంగా గ్రామ పెద్దలు మరియు ప్రజల ఆధ్వర్యంలో గిరక బండి పోటీలు నిర్వహించారు. గిరక బండి పోటీలలో మొదటి విజేత గుడిసె రంగప్ప 21 44, రెండవ విజేత కోడుమూరు మండలం గోరంట్ల గ్రామానికి చెందిన సూరి 2011.7, మూడవ విజేత కోడుమూరు మండలం లద్దగిరి గ్రామానికి చెందిన రవి1819.2, నాల్గవ విజేతగా వెల్దుర్తి మండలం బొమ్మరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మనోజ్ 1800, ఐదవ విజేత గా వెల్దుర్తి మండలం అల్లు గుండు గ్రామానికి చెందిన గోపాల్ 1738.9 అడుగులు గిరక బండి లాగి విజేతలుగా నిలిచి గ్రామ పెద్దల ఆధ్వర్యంలో బహుమతులను స్వీకరించారు. ఈ కార్యక్రమం నందు గ్రామ పెద్దలు వడ్ల వెంకటేశ్వర్లు లక్ష్మీ మాదిరెడ్డి, ప్రభాకర్, మాదిరెడ్డి, ప్రభాకర్ రామ మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గాల వారీగా జిడిడిపి పెంచే విధంగా యాక్షన్ ప్లాన్ రూపొందించండి

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.




**కర్నూలు ప్రతినిధి మార్చి 28 (సీమకిరణం న్యూస్) :** నియోజకవర్గాల వారీగా జిడిడిపి పెంచే విధంగా యాక్షన్ ప్లాన్ రూపొందించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి నియోజకవర్గ స్పెషల్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో నియోజకవర్గ విజన్ కార్యాచరణ ప్రణాళికపై నియోజకవర్గ స్పెషల్ అధికారులతో, నియోజకవర్గ విజన్ కార్యాచరణ ప్రణాళిక సిబ్బందితో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2025-26 నియోజకవర్గ కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ లలో అన్ని నియోజకవర్గాలు 85 శాతం పైగా స్కోరు సాధించి గ్రేడ్ ఏ లో ఉన్నారని, అక్కడితో సంతృప్తి చెందకుండా 2026-27 సంవత్సరంలో 90 శాతం పైగా మార్కులు సాధించి గ్రేడ్ ఏం లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ నియోజకవర్గ స్పెషల్ అధికారులను ఆదేశించారు. స్కోరుతో పాటు డేటా ఎంట్రీని కూడా నిర్ణీత సమయంలోగా పూర్తి చేయడం చాలా ముఖ్యమని, ఆమేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర విభజన (2014) తర్వాత ఆంధ్రప్రదేశ్ ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ రంగం వాటా పెరిగిందన్నారు. కానీ పారిశ్రామిక, సేవా రంగాల్లో వాటాలు గణనీయంగా తగ్గాయన్నారు. సేవా రంగం ద్వారా వచ్చే ఆదాయం 10% కంటే ఎక్కువ తగ్గిందని, దీనివల్ల రాష్ట్ర ఆదాయంపై ప్రభావం పడిందన్నారు. సేవా మరియు పారిశ్రామిక రంగాలు తగ్గడం వల్ల రాష్ట్ర తలసరి ఆదాయం కూడా ప్రభావితమైందని కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి పరిశ్రమలను స్థాపించడం, సేవా రంగాన్ని ప్రోత్సహించడం, ఉపాధి అవకాశాలను పెంచడం తద్వారా తలసరి ఆదాయాన్ని పెంచవచ్చని కలెక్టర్ తెలిపారు. కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ను సక్రమంగా పర్యవేక్షిస్తే, ఆటోమేటిక్ గా జిల్లా జిడిపి పెరుగుతుందన్నారు. మన జిల్లా భౌగోళిక పరిస్థితులను బట్టి చూస్తే, మనకు ఫిషింగ్, ఫారెస్ట్రీ చాలా తక్కువగా ఉన్నాయన్నారు. మనకున్నది ప్రధానంగా హార్టికల్చర్, అగ్రికల్చర్, పశు సంవర్ధక శాఖ ఈ మూడూ ఎక్కువగా ఉన్నాయన్నారు. అందువల్ల హార్టికల్చర్ మీద ఎక్కువ దృష్టి సారించాలన్నారు. రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది కాబట్టి జిల్లాలో హార్టికల్చర్ పెరగాలన్నారు. ప్రతి ఒక్క నియోజకవర్గ స్పెషల్ అధికారి మీ నియోజకవర్గాల్లో, మీ మండలాల్లో సంబంధిత హార్టికల్చర్ అధికారులతో మాట్లాడి, హార్టికల్చర్ విస్తరణ ఎంతవరకు ఉందో చూడాలన్నారు. మనకున్న తక్కువ వర్షపాతం, పొడి వాతావరణ పరిస్థితుల్లో మల్లె సాగును ప్రోత్సహించడం వల్ల రైతు తలసరి ఆదాయం పెరుగుతుందన్నారు. అలాగే నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో టొమాటో, ఉల్లిపాయలను ప్రోత్సహించవచ్చన్నారు. ఈ సంవత్సరం 'ఎల్ నినో' ప్రభావం ఎక్కువగా ఉంటుంది కాబట్టి, వర్షాధారిత ప్రాంతాల్లో ఈ పంటలు వేయవద్దన్నారు. ఈ విధంగా ఆలోచన చేసి వ్యూహాత్మకంగా ప్లాన్ చేసుకోవాలన్నారు. అగ్రికల్చర్ కి సంబంధించి జిల్లాలో ప్రధానంగా పత్తి, కందులు, శనగలు, మొక్కజొన్న వంటి మేజర్ పంటలు ఉన్నాయన్నారు. ఇవే కాకుండా పశు సంవర్ధక శాఖ కు సంబంధించి గుడ్ల ఉత్పత్తి పర్వాలేదని, మాంసం ఉత్పత్తిలో మనం టాప్ జిల్లాల్లో ఒకటిగా ఉన్నామన్నారు. పాల ఉత్పత్తిలో మాత్రం చాలా వెనుకబడి ఉన్నామన్నారు. ఉత్పత్తిని పెంచడానికి మనం ప్రస్తుతం ఆడ దూడల ఉత్పత్తిపై దృష్టి పెడుతున్నామన్నారు. దీని కోసం శాస్త్రవేత్తలు 'సెక్స్ సార్టెడ్ సీమెన్' అనే విధానాన్ని ఉపయోగిస్తున్నారన్నారు. దీని వల్ల భవిష్యత్తులో పాలు మరియు ఇతర ఉత్పత్తుల దిగుబడి పెరిగే అవకాశం ఉందన్నారు. అటవీ, మత్స్య సంపద రంగాలు మన దగ్గర చాలా తక్కువగా ఉన్నాయన్నారు. తయారీ రంగంలో ప్రస్తుతం పెట్టుబడులు ఎక్కువగా పెడుతున్నాం కాబట్టి జిల్లా అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. పరిశ్రమల రంగంలో హోటళ్లు, రవాణా, కమ్యూనికేషన్ వంటివి ముఖ్యమైనవని, వాటిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. పి4 కి సంబంధించి లబ్దిదారుల కుటుంబాలను, మార్గదర్శకులను గుర్తించిన తర్వాత, లబ్ధిదారుల వ్యక్తిగత అవసరాలైన ఉద్యోగం, నైపుణ్యం, ఇల్లు లేదా ఇంటర్నెట్ కనెక్షన్ లాంటివి గుర్తించాలన్నారు. ఆ కుటుంబాల తలసరి ఆదాయాన్ని పెంచడానికి ఈ గుర్తింపు చాలా ముఖ్యమన్నారు. ఇందుకు గాను మార్గదర్శకులను గుర్తించడంలో పురోగతి తీసుకొని రావాలన్నారు. ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకొని మార్గదర్శకులను గుర్తించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మార్చి 30వ తేదీన జిల్లా ఇన్చార్జ్ మంత్రి, పరిశ్రమల శాఖ మంత్రి సమక్షంలో జిల్లా స్థాయిలో 'బడ్జెట్ అవుట్‌రీచ్ ప్రోగ్రామ్' నిర్వహిస్తున్నామన్నారు. తదనంతరం స్పెషల్ ఆఫీసర్లు తమ నియోజకవర్గాల్లో ప్రజా ప్రతినిధులతో చర్చించి, బడ్జెట్ అవుట్‌రీచ్ ప్రోగ్రామ్ ను ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా మార్చి 30 వ తేది రాష్ట్ర స్థాయి పి4 కార్యక్రమం మధ్యాహ్నం 4:20 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. దీనికి అనుగుణంగా జిల్లా స్థాయి కార్యక్రమాన్ని మధ్యాహ్నం 2:30 గంటలకు ప్రారంభించాలన్నారు. ప్రజా ప్రతినిధులను ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానించాలన్నారు. కార్యక్రమంలో సిపిఓ భారతి, నియోజకవర్గ స్పెషల్ అధికారులు హౌసింగ్ పిడి చిరంజీవి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి, డీఆర్డిఏ పిడి రమణ రెడ్డి, డిపిఓ భాస్కర్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, ఆదోని ఇంచార్జి సబ్ కలెక్టర్ అజయ్, మంత్రాలయం టీడీపీ పార్టీ ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి, ఆలూరు టీడీపీ పార్టీ ఇంచార్జి వైకుంఠం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ నూకల శంకర్‌దబాబు సేవలు ప్రశంసనీయం

మాజీ జెడ్పిటిసి మాకం తిరుపతయ్య



**నాగర్ కర్నూల్ ప్రతినిధి మార్చ్ 28 (సీమకిరణం న్యూస్) :** లింగాల మండలం దారారం గ్రామంలో శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన సేద్యపు ఎద్దుల విభాగం జిల్లా స్థాయి బండలాగుడు పోటీలకు ముఖ్య దాతగా వ్యవహరించిన ధారారం గ్రామవాసి, నూకల రాజమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ నూకల శంకర్ బాబును ఘనంగా సన్మానించారు. ఈ పోటీలలో మొదటి బహుమతిగా రూ.25,000 నగదు అందజేసి రైతులకు ప్రోత్సాహం అందించిన ఆయన సేవలను సభలో పలువురు నాయకులు ప్రశంసలతో ముంచెత్తారు. గ్రామీణ క్రీడలను ప్రోత్సహిస్తూ, రైతుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో శంకర్ బాబు చూపుతున్న ఆసక్తి అభినందనీయం అని కొనియాడారు. మాజీ జెడ్పిటిసి మాకం తిరుపతయ్య, టీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కేటి తిరుపతయ్య, ధారారం గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు కలిసి శంకర్ బాబును శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి, రైతుల శ్రేయస్సు, సామాజిక సేవలో శంకర్ బాబు ఎప్పుడూ ముందుండి సహకరిస్తున్నారని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలకు పెద్ద ఎత్తున సహాయం అందిస్తూ, యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న శంకర్ బాబు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. గ్రామీణ సంప్రదాయాలను కాపాడడంలో ఆయన చేస్తున్న కృషి విశేషమని అభిప్రాయపడ్డారు. డాక్టర్ నూకల శంకర్ బాబు మాట్లాడుతూ, రైతులు బలంగా ఉంటేనే దేశం బలంగా ఉంటుందని, పశుసంపదను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా రైతులకు ఉపయోగపడే కార్యక్రమాలకు తన వంతు సహాయం కొనసాగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని శంకర్ బాబును అభినందించారు.

